بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ     نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ     وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 14.04.2023 (Telugu)**

# హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం రచనల ఆధారంగా లాఇలాహ ఇల్లల్లాహ్ వాక్యపు విజ్ఞానవంతమైన విశ్లేషణ, ప్రపంచ సాధారణ శాంతి స్థాపన కొరకు దుఆల పిలుపు

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 14.04.2023 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشۡهَدُ أَنۡ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحۡدَهُ لَا شَرِيۡكَ لَهُ وَأَشۡهَدُ أَنَّ مُحَمَّدًا عَبۡدُهُ وَرَسُوۡلُهُ أَمَّا بَعۡدُ فَأَعُوۡذُ بِاللّٰهِ مِنَ الشَّيۡطٰنِ الرَّجِيۡمِ۔
بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ اَلۡحَمۡدُ لِلّٰهِ رَبِّ الۡعٰلَمِيۡنَ۔ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ مٰلِكِ يَوۡمِ الدِّيۡنِ۔ إِيَّاكَ نَعۡبُدُ وَإِيَّاكَ نَسۡتَعِيۡنُ۔ اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ۔ صِرَاطَ الَّذِيۡنَ أَنۡعَمۡتَ عَلَيۡهِمۡ غَيۡرِ الۡمَغۡضُوۡبِ عَلَيۡهِمۡ وَلَا الضَّآلِّيۡنَ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. لا الہ الا اللہ (లాఇలాహ ఇల్లల్లాహ్) అనే వాక్యముపై దైవ ఏకత్వ పునాది గలదు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అల్లాహ్ తఆలా ప్రసన్నతను పొందుటకు لا الہ الا اللہ చదివిన వ్యక్తిపై నిశ్చయముగా అల్లాహ్ తఆలా నరకమును నిషేధించెను. అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు అతని వైపు మోకరిల్లుతు తమ దృష్టిని అల్లాహ్ తఆలా వైపు అంకితం చేస్తూ మానవుడు لا الہ الا اللہ చదివినప్పుడు అతడు అల్లాహ్ తఆలా శుభములకు వారసుడగును.

అగ్ని అతనిపై నిషేధించబడునని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పినట్లు ఇదే బోధనను సందేశహరులందరు అందించారు. నేను, నా కంటే పూర్వము ప్రవక్తలందరు తెలిపిన ఉత్తమ వాక్యము لَا اِلٰہَ اِلَّا اللّٰہُ وَحۡدَہٗ لَا شَرِیۡکَ لَہٗ. ఇది ప్రవక్తలందరి బోధన. కాని దురదృష్టవశాత్తు ఆయా ప్రవక్తల జాతులు ఈ బోధనను విస్మరించి నేరుగా లేదా పరోక్షంగా మరచిపోయి అన్యారాధనకు మార్గముగా చేసుకున్నాయి. అన్యారాధనను పూర్తిగా అంతము చేసిన బోధన మనకు అందించిన మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సమాజములో ప్రవేశించు అనుగ్రహము అల్లాహ్ తఆలా మనకందించెను. వారు సల్లం మనకు దైవ ఏకత్వ స్వచ్ఛమైన బోధన అందించి మన ఇహపరలోకమును చక్కదిద్దినారు. ఇప్పుడు ఎవరైతే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి నిజమైన బోధనను ఆచరింతురో, నిస్వార్థముగా దైవ ఏకత్వమును అంగీకరించినవారే అల్లాహ్ తఆలా శుభములకు వారసులగుదురు. వారు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సిఫానసు నుండి భాగము పొందెదరు.

వారి సల్లం సిఫారసు పొందాలంటే స్వచ్ఛమైన మనస్సుతో لا الہ الا اللہను పలుకవలెను. ఇందులో ప్రాపంచిక కల్పితముండకూడదు. సిఫారసు అధికారము పొందిన చివరి, సంపూర్ణ ప్రవక్త వారు సల్లం మాత్రమే. వారి సిఫారసు పొందాలంటే అల్లాహ్ తఆలా ఆదేశము మేరకు వారి సల్లంను విశ్వసించుట కూడ తప్పనిసరే.

ఈ కాలపు ఇమామ్, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన బానిసను అంగీకరించు అనుగ్రహము అల్లాహ్ తఆలా మనకందించినందుకు మనమెంతో అదృష్టవంతులము. వారు (అ) ఇస్లాం ఆదేశములను విడమరచి, వాటినెంతో వివేకముతో మనకు తెలియజేశారు. వారు (అ) لا الہ الا اللہ

లోతు గురించి మనకు చెప్పినట్లే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయి గురించి మనకు తెలియ పరచినారు. ఇప్పుడు నేను ఈ విషయము గురించి హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారి కొన్ని పంక్తులను ప్రవేశ పెట్టెదను. అవి ఈ అంశమును ఎంతో అందంగా తెలియపర్చును. మనము కూడ ఈ అంశమును లోతుగా అర్థము చేసుకొంటూ తమ ఆత్మ పరిశీలన చేసుకోవలెనని సూచించును.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. అల్లాహ్ తఆలా తన ఆదేశము اَلْيَوْمَ اَكْمَلْتُ ను వివరిస్తు తాను స్వయంగా ఇట్లు తెలిపెను. ఇందులో మూడు గుర్తులుండుట చాలా ముఖ్యము. మొదటిది: اَصْلُهَا ثَابِتٌ దీని పునాదులు గట్టిగా ఉన్నాయి. రెండవ గుర్తు ఏమనగా فَرْعُهَا فِى السَّمَآءِ దాని కొమ్మలు ఆకాశానికి చేరుకొనును. మూడవ గుర్తు ఏమనగా تُؤْتِىْ اُكُلَهَا كُلَّ حِيْنٍ అనుక్షణం తాజా ఫలములను అందించును. ఇట్లనిరి. ఇస్లాం మాత్రమే ఈ ప్రమాణమునకు అనుగుణంగా ఉన్నది. ఇంకా ఇట్లనిరి. మొదటి గుర్తు విశ్వాస సూత్రములు. దీని అర్థము لاالٰہ الااللہ. దీని ప్రాముఖ్యత ఎంత వున్నదనగా పవిత్ర ఖుర్ఆన్‌లో ఇట్లు తెలుపబడెను. దీని నిదర్శనములన్ని కొన్ని పుటలలో కూడ అంతము కాలేవు. అల్లాహ్ తఆలా సర్వ సృష్టి, ప్రపంచ వ్యవస్థ పరంపర మొత్తం ఈ ప్రపంచ సృష్టికర్త ఒకడున్నాడని తెలుపుతుంది. అతనికి దయామయుడు, కారుణ్యమూర్తి, సర్వ శక్తిమంతుడు, సాటిలేనివాడు, శాశ్వితుడు, తోచినది చేయువాడు వంటి అనివార్య లక్షణములుండవలెను. అన్ని ముఖ్యమైన లక్షణములకు మూలమతడు. సువార్తవాణిని అందించువాడు కూడ. కావున لاالٰہ الااللہ అనేది ఒక సాధారణ ఆరాధ్యదైవమును హృదయములో ఆలోచింపజేయక మన దేవుడు ఆది నుండి ఉన్నాడని, ఎల్లప్పుడు వుంటాడని ఆలోచన కూడ గట్టిగా కలిగిస్తుంది. అతడు ప్రతి వస్తువు, ప్రాణికి సృష్టికర్త. సర్వ అవసరాలకు అతని ఆస్థానములోనే మోకరిల్లవలెను. విశ్వాసము ఈ విధంగా మారినప్పుడు అది సంపూర్ణ విశ్వాసమవుతుంది. ఇందులో అన్యారాధన కలుషితం కానే కాదు. ఇదే విశ్వాసము గురించి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అల్లాహ్ తఆలా ప్రసన్నతను పొందుటకు لاالٰہ الااللہ చదివిన వ్యక్తిపై నిశ్చయముగా అల్లాహ్ తఆలా నరకమును నిషేధించెను.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. అల్లాహ్ తఆలాతో మాత్రమే మనము సహాయము ఆశించవలెను, ఈ అర్హత అతనికి మాత్రమే గలదు. మరొకరికి ఈ హక్కు లేదు. ఇదే విషయమును పవిత్ర ఖుర్ఆన్ గట్టిగా సూచించెను. అందుకే ఇట్లు తెలిపెను. నిన్నే ఆరాధిస్తాము, నీ ప్రార్థన కొరకు కూడ నిన్నే సహాయము కోరుతాము. సహాయము కోరబడు హక్కు కేవలం అల్లాహ్‌కు మాత్రమే గలదని దీని ద్వారా స్పష్టమగుతుంది. రెండవ దశలో ఈ హక్కు దైవ మిత్రులకు, స్వచ్ఛమైన వ్యక్తులకు ఇవ్వబడినది. వారి దుఆల ద్వారా కూడ సహాయము లభిస్తుంది. ఇట్లనిరి. స్వంతంగా ఏ విషయమును కల్పించుకోవద్దు అల్లాహ్ తఆలా ఆదేశములు, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశమునకు లోబడి వుండవలెను. దీని పేరే సత్పథము. ఈ విషయము لَا اِلٰہَ اِلَّا اللّٰہُ مُحَمَّدٌ رَّسُوْلُ اللّٰہِ ద్వారా కూడ తెలుస్తుంది. మానవుని ప్రియునిగా, ఇష్టమైన దైవముగా అల్లాహ్ తఆలా మాత్రమే ఉండవలెనని దీని మొదటి భాగము నుండి తెలుస్తుంది. రెండవ భాగము నుండి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తుత్వము స్పష్టమగుతుంది.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. పలుకువాడు ఆచరణ రూపంలో నిరూపించ

నంతవరకు لا إله إلا الله హక్కు చెల్లించలేదు. ఇదే విశ్వాస నిబంధన. అల్లాహ్ హక్కులు, ప్రజల హక్కులను చెల్లించుట అనివార్యము. అనంతరం మానవుడు لا إله إلا اللهను ఆచరించినవాడగును. అటువంటి స్థితిలోనే మానవుడు అల్లాహ్ తఆలా ఆస్థానములో అసత్యుడిగా మారడు.

ఈ వాక్యపు రెండవ భాగము ఆదర్శము కొరకు గలదు. సందేశహరులు ఆదర్శము కొరకు అవతరిస్తారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అందరికంటే గొప్ప ఆదర్శముగా వచ్చిరి. వారిలో ప్రవక్తలందరి ఆదర్శములు చేర్చబడినవి. అల్లాహ్ తఆలా ఆదేశములను సరిగ్గా వారే ఆచరించారు, వారే వివరించారు. వాటిని ఆచరించి కూడ చూపారు.

తమను విశ్వసించేవారిని ఉద్దేశిస్తూ హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఆచారముగా చేసే బైఅత్ లాభించదు. ఇటువంటి బైఅత్‌తో ప్రయోజనము కలుగదు. తమ ఉనికిని విడిచి పెట్టి స్వచ్ఛందంగా బైఅత్ చేసిన వ్యక్తితో సంబంధము పెంచుకున్నప్పుడే బైఅత్ లబ్ధి కలుగును. సాధ్యమైనంత వరకు ఎవరి బైఅత్ చేసినారో పద్ధతులలో, ప్రార్థనలలో వారిని ఆదర్శంగా తీసుకోవలెను. మనము ఎంత వరకు لا إله إلا اللهను ఆచరించినామో అని రాత్రింబవళ్లు తమ ఆత్మ పరిశీలన చేసుకోవలెను. ఇంకా ఇట్లనిరి. ముస్లిం కలిమా చదివి అలసత్వమును వహించవలెనని నా ఉద్దేశము ఏ మాత్రం కాదు. తమ వ్యాపారములు, ఉద్యోగములలో నిమగ్నము కావచ్చును. కాని అల్లాహ్ హక్కును చెల్లించుటకు కూడ శ్రద్ధ చూపుట తప్పనిసరి. వ్యాపారము చేస్తున్నప్పుడు కూడ అల్లాహ్ తఆలా భక్తిని గుర్తుంచుకోవలెను. ప్రతి విషయములో ధర్మమునకు ప్రాధాన్యతనివ్వవలెను. ప్రపంచమే ప్రధాన ఉద్దేశము కాకూడదు. అసలైన ఉద్దేశము ధర్మము కావలెను. తద్వారా ప్రాపంచిక పనులు కూడ ధార్మికంగానే మారుతాయి. అనుచరులు (రజి) కూడ కఠినాతి కఠిన సమయములలో సైతం అల్లాహ్‌ను విడిచి పెట్టలేదు. లేదా దేవునిని విస్మరించలేదు. నమాజులను కూడ విడిచి పెట్టక దుఆలతోనే కాలం గడిపినారు.

కలిమా వాస్తవికత, దాని అర్థము, దానిని ఆచరించుట గురించి హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. విశ్వసించుట అనగా పవిత్ర ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ తఆలా ప్రస్తావించిన ఆదేశములను ఆచరణ రూపంలో బహిర్గతపరచుట. అనగా ఆచరణరీత్యా ప్రాపంచికముపై ధర్మమునకు ప్రాధాన్యత ఇవ్వవలెను. కనుక సహృదయముతో لا إله إلا اللهను నమ్మిన వ్యక్తి స్వర్గములో ప్రవేశించెను. అనంతరం అల్లాహ్ తఆలా తప్ప మరెవరు అతని ఆరాధ్యదైవము కాలేడు. అతడు కేవలం అల్లాహ్ తఆలా ప్రీతిని ఆశించును. బాధలతో అతడు వ్యాకులత చెందడు. ఎందుకనగా అల్లాహ్ తఆలా తన మిత్రుని సహాయానికి వెంటనే వస్తాడని అతనికి నమ్మకముంటుంది.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. దైవ హక్కులు, ప్రజల హక్కులను చెల్లించనంత వరకు لا إله إلا الله నిజమైన భావమును పొందలేరు. ఒక సోదరుడు మరో సోదరుని హక్కును హరిస్తాడు. వస్తువులను ఎంత వరకు నమ్ముతారనగా దేవుణ్ణి పనికిరాని అవయవముగా నిర్ణయిస్తారు. దైవ ఏకత్వ నిజమైన భావమును అర్థము చేసుకున్న వారు చాలా తక్కువ మంది ఉన్నారు. మానవుడు కలిమా వాస్తవమును తెలుసుకున్నచో, దానిని పాటించినచో అతడు చాలా ప్రగతి చెందవచ్చును. తద్వారా దేవుని విచిత్ర శక్తులను దర్శించగలడు. పాపములన్నిటిని దూరము చేసుకున్నప్పుడే నిజమైన దైవ

ఏకత్వ ఆరాధకుడు కావచ్చును. ఆయా పాపముల నుండి తమను తాము దూరము చేసుకొనుటకు మనలోని ప్రతి ఒక్కరు ఈ రమజాన్‌లో కృషి చేయవలెను. తద్వారా మనము لا اله الا الله ను స్వచ్ఛమైన రీతిలో విశ్వసించినవారగుదుము. రమజాన్‌లోని మిగిలిన ఈ రోజులలో మనము కృషి, దుఆతో మనలోని పాపలములన్నిటిని దూరము చేసుకొనుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక!

రమజాన్ చివరి పది రోజులలో లైలతుల్ ఖద్‌ర్ గురించి మనము మాట్లాడుకుంటాము. మనము మన మాటలను, పనులను అల్లాహ్ తఆలా ఆదేశములకు అనుగుణంగా మార్చుకొనుటకు సిద్ధమైనప్పుడు, వాటిని ఆచరించినిప్పుడు, వాటిని తమ జీవిత శాశ్వత భాగముగా చేసుకున్నడే మనకు వాస్తవ రీతిలో లైలతుల్ ఖదర్ లభిస్తుంది. లైలతుల్ ఖద్‌ర్ పొందిననట్లు తెలిపే నిజమైన సంకేతము ఇదే. మన హృదయములలో ఎటువంటి విప్లవము ఏర్పడినదో అదే అసలైన గుర్తు.

కొన్ని జమాఅత్‌లు నేను చెప్పిన ఒక విషయమును దృష్టియందుంచుకొని కొన్ని దుఆల కార్యక్రమాలను చెపట్టినాయి. నేను చెప్పిన విషయమేమనగా మనము మూడు రోజులు దుఆలు చేసినచో అల్లాహ్ తఆలా ప్రత్యేక శుభము కలుగవచ్చును. ఈ మూడు రోజులు దుఆలు చేసి, తర్వాత మరల మన పాత జీవితమునే గడుపుతామని, لا اله الا الله అసలు ఉద్ధేశమును మర్చిపోతామని మనము ఈ మూడు రోజులను ప్రత్యేకంగా నిర్ణయించుకున్నచో అల్లాహ్ తఆలా మన హృదయముల స్థితులను ఎరుగునని, మన ఉద్ధేశములు అతనికి తెలుసునని, అతనితో ఏదియును దాగి లేదని గర్తుంచుకోవలెను. ఇటువంటి స్థితిలో ఎలాంటి ప్రయోజనము కలుగదు. అల్లాహ్ తఆలా ప్రసన్నతను పొందుటకు ఈ రోజులను గడపదలచినచో ఇక ముందు ఈ రోజులు మా జీవితముల శాశ్వత భాగములుగా మారునని ప్రతిజ్ఞ చేసినచో వ్యతిరేకులు మనకు కల్పిస్తున్న బాధలను దూరము చేయుటకు అల్లాహ్ తఆలా తన ప్రత్యేక సహాయ, సహాకారమును బహిర్గతం చేయును. ఇన్ షాఅల్లాహ్.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాంకు త్వరగా లేదా కొత్త కాలము తర్వాత విజయము అందిస్తానని అల్లాహ్ తఆలా వారితో వాగ్దానము చేసెను. మనము لا اله الا الله వాస్తవమును అర్థము చేసుకొంటూ, తమ ఆరాధ్యదైవము, ఉద్దేశము, లక్ష్యమును కేవలం అల్లాహ్ తఆలా ఉనికినే చేసుకొని ప్రపంచము కంటే ఎక్కువ అల్లాహ్ తఆలా ప్రేమ, అతనిని పొందాలని మనము నిర్ణయించుకున్నచో విప్లవము త్వరగా రావచ్చును. మనము మన స్థితులలో శాశ్వత మార్పు చేసుకొనుటకు ప్రతిజ్ఞ చేయవలెను.

చివరలో హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఈ రోజులలో ప్రపంచములోని సామాన్య శాంతి, స్థిరత్వము కొరకు కూడ దుఆ చేస్తూ ఉండండి. అల్లాహ్ తఆలా మానవజాతిని కరుణించి, అనుగ్రహించుగాక!

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ

اَعْمَالِنَا مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ وَنَشْهَدُ اَنْ لَّا اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ اِنَّ اللّٰهَ يَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِي الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ يَعِظُكُمْ

لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*